# వెలుతురు స్నానం

- తిరువాయపాటి రాజగోపాల్

అనుకోకుండా సరోజిని ఎదురవడం అద్భుతం!

సరోజిని.. సౌందర్యఖని..

ముమ్మాటికీ సౌందర్యఖని..

ఒంపుసొంపుల గని..

కనుముక్కుతీరు, పలువరుస, వంకీలు తిరిగిన శిరోజాలు, తారసపడ్డ మగాళ్ల మెదళ్లని వెంటాడి, వేటాడి వేదనామయం చేసే.. నిమ్నోన్నతాలు.. ఎత్తు..ఎత్తుకు తగ్గ వెడల్పు.. రాయంచ గమనం..

వీటన్నిటినీ తలదన్నే మాటకారితనం.. కలబోస్తే, వెరసి సరోజిని.

సరోజినిని నేను ప్రే(కా)మించానా?

ఏమో.. సమాధానం స్పష్టంగా నాకే తెలీదు.

కాలం గాయాలు మాన్పుతుందంటారు.. కాదనిపిస్తుంది.. కొన్ని స్మృతులు ఎంతకాలం గడిచినా పాతబడవు.. కొన్ని గాయాలు వత్సరాలు గడిచేకొద్దీ వ్రణాలుగా తయారవుతాయి.

సరోజిని జీవితంలో నన్ను ఎన్నటికీ వీడని సౌగంధికం!

టౌన్‌క్లబ్ సెంటర్లో నేనెక్కబోతున్న బస్సు తాను దిగింది...

నన్ను చూడగానే ఒకే ఒక్కక్షణం సరోజిని భృకుటి ముడివడింది...

అంతే-

కల్హార ముకుళాలు విచ్చుకున్నాయ్. సరోజిని పెదవులు.. లోన మల్లెమొగ్గల సరం తళుక్కుమంది. పలువరస.. ఒక విద్యుల్లత పట్టపగలు జిగేలుమంది. అపురూపమైన, అనన్యమైన, అనితర సాధ్యమైన సరోజిని చిరునవ్వు...

చిరునవ్వుకు భావుకులు ఎందుకంత వెలకడతారో సరోజిని మందహాసం వీక్షించే మహద్భాగ్యం కలిగిన ఎవరికైనా అర్థమౌతుంది.

''మీరు.. మీరు..

మీరేనా?

మీరేకదూ.. మీరేకదూ..

బాప్‌రే.. మీరే..

రండి.. రండి.. రండి'' అంటూ చనువుగా మోచేతిమీద అరచేయి ఆన్చి నన్ను ప్రక్కకు నడిపించింది.

అరచొక్కా వేసుకుని వున్నాను.

సరోజిని ఆశ్చర్యంగా, ఆర్ద్రంగా అరచేయి ఆన్చిన చోట ఆమె హృదయం తెలుస్తోంది.

స్పర్శకున్న మహత్తర గుణం అది...!

అందుకే వైద్యశాస్త్రంలో వైద్యుడు రోగిని ఎంతమార్దవంగా, అభయపూర్వకంగా స్పృశించి పరీక్షించాలో చెబుతారు.

ఎదురయిన సరోజినిని చూసి నేను అప్పుడే ఒకానొక తాదాత్మ్యంలోకి జారిపోనారంభించాను.

ఎప్పటి సరోజిని..

ఎన్నాళ్లయింది..

ఎన్నేళ్లయింది.

మేం కలుసుకుని..

కాదు.. మేం విడిపోయి...

నాజీవన కాసారంలో మధురోహలు నింపి. ... పొంగించి మమకారం పూయించి, ... నెగడు రగిలించి.. ఒక మౌన ఘోష అర్ధ... నిశ్శబ్దంలోకి జారిపోయినట్టు... సరోజిని న... సింది. నవ్వించింది, ఏడిపించింది, కోప... సహించింది, కళ్లనిండా నిండింది, కలల్లో ... డింది... ఆపై.. ఆపై.. నిర్దయగా నిష్క్రమించి...

''ఎప్పుడొచ్చారు?

ఎందుకొచ్చారు?

ఎక్కడ దిగారు?

ఎక్కడున్నారు?

ఇక్కడెన్నాళ్లుండారు..?'

సరోజిని తూణీరంలోంచి జారిపడ్డాయి.

'పంచవిశిఖ' మన్మధుడికి ఐదు బాణాలట!

సరోజిని అప్రయత్నంగానే ఐదు ప్రశ్నలే వేసి... తుమ్మెదలు ఝుంకారం చేస్తున్నట్టునిపించింది... జిని గొంతు.

జవాబు చెప్పబోయేంతలో మళ్లీ తనే...

''అన్నప్రాశన నాడే ఆవకాయబద్ద అన్నాట్ట ... కెవడో. కనబడీ కనబడగానే ఇన్ని ప్రశ్నలూ రొ... వేసేస్తున్నానుచూడు'' అంటూ తనమీద తానే ... క్కుని ఆటోని కేకేసింది.

నా కుడి అరచేతిని తన ఎడంచేతి సుతా... వేళ్లతో పాణిగ్రహణం చేసి ఆటోలోకి అడుగిడ...

''లింగేశ్వర్‌నగర్'' అంది ఆటోవాడితో.

''ఏవిటలా దైవాధీనం ముఖం పెట్టు... న్నారు.. ఇప్పుడు.. మనం.. మనింటికి.. లిం... గర్‌లో ఉన్న సొంత ఇంటికి వెడుతున్నాం.''

ఆటోలో సరోజిని నన్ను తాకుతూ కూర్చుంది... యత్నంగానే నా చూపులు కుదురైన, బలమై... లమైన ఆమె జఘనం మీద ఆగాయి. చక్కటి ... నడుం చుట్టూ బిగుసుకున్న ఖరీదైన లేత ... పండు రంగుచీర, కవ్విస్తున్న పొందికైన ఒడి... గ్యంగా, ఏపుగా చీరక్రింద ఆకారం సంతరించు... తొడలు..

సన్నిహితంగా కూర్చోవడంతో సరోజిని ఎడ... నా కుడితొడకు తగిలీ తగలక తగులుతోంది... స్తున్న ఆ సుతారమైన స్పర్శ ఉద్విగ్నపరుస్తూ...

''ఎన్నాళ్లయింది మహానుభావా.. ని... చూసి.'' గళం నిండా ఆత్మీయత జాలువా... అంది.

''అవును.. ఎన్నాళ్లయింది?'' నూతిలోంచి... నట్టు నా గొంతు పలికింది.

అనుకుని కూర్చుని ఉండడంతో ఆటో ... నాకుడి మోచేయి సరోజిని రొమ్ముకి గుచ్చు... ఒళ్లు ఝల్లుమంది.

ఎన్నాళ్లకి..: ఎన్నేళ్లకి, స్వచ్ఛందంగా ... అందంగా, సుతారంగా గుండె లయ తప్పి...

ఆచ్ఛాదనలేని ఆమె అందమైన పొట్ట, ... వక్షం క్రింద ఒంపు తిరిగిన నడుంమీద ...

మడత...

ఈ మడత ఓ పుష్కరం క్రితం లేదు. అప్పట్లో చర్మం మీద మరింత మెరుపు, పసిమి!

పదేళ్ల క్రితం మేం విడిపోయినప్పుడు సరోజినికి ఇరవై తొమ్మిదేళ్ళు. అంటే.. ఇప్పుడు 39. నాకంటే పదమూడేళ్లు చిన్నది. ఈ పదేళ్లలో కొంచెం ఒళ్లు చేసింది. అందం మరింత ఘనీభవించింది. మంద్ర స్థాయి హిందోళంలా!

నాణ్యమైన పమిట క్రింద పాలిండ్ల మీద దృష్టి ఆనింది...

మగదృష్టి...



ఆటో కుదుపులకి సుతారంగా కదులుతున్న చనుదోయి... ఏదో కావ్యనాయిక ప్రౌఢత్వం సంతరించుకుని ప్రబంధ వీధుల నుండి దారి తప్పి నేరుగా నా ప్రక్కకు చేరిన అనుభూతి...

ఆటో ఆగింది...

ఈలోకంలోకి వచ్చాను..

''దిగండి'' అంది.

మంత్రించినట్టు మౌనంగా దిగాను.

ఆటోకి డబ్బు చెల్లించి ఇనుపగేటు తీసి కాంపౌండులోకి దారితీసింది.

అత్యాధునికంగా.. కళాత్మంగా తీర్చిదిద్దబడిన రెండతస్తుల భవంతి.

పోర్టికోలోకి ప్రవేశించి కాలింగ్ బెల్ నొక్కింది. టింగ్.. టింగ్‌మని లోన సవ్వడి... ''భౌ''మని దిక్కులు పిక్కటిల్లేట్టు లోనుండి కుక్క మొరిగింది. ఉలిక్కిపడ్డాను. నాకు కుక్కలంటే చెప్పరానంత భయం. సరోజినికి తెలుసు. ''మమ్మీ...'' అని లోపలి నుండి కిన్నెర స్వరం.

''జిమ్మీని కట్టేసి తలుపుతియ్యి'' అంది సరోజిని. లేకపోతే నేను ఝడుసుకుంటానని సరోజిని తీసుకున్న జాగ్రత్త.

తలుపు తెరవగానే నైటీలో పదహారేళ్ల పడుచుపిల్ల. బాపు బొమ్మకి జీవం పోసినట్టు! పచ్చటి పసిమి.. చక్కటి కనుముక్కుతీరు.. కొద్దిగా చెదరిన అధునాతన హెయిర్‌కట్.. తెలివితేటలు, జీవం ఉట్టిపడే కళ్లు...

''షాలిని.. నాకూతురు.''

''షాలినీ.. సుదర్శనం మాష్టారు... మై టీచర్, ఫ్రెండ్, ఫిలాసఫర్ అండ్ గైడ్'' అంది పరస్పరం పరిచయం చేస్తూ...

''నమస్తే.. సర్'' అంటూ శాలిని ఇంట్లోకి దారితీసింది.

ఇల్లు అధునాతనంగా ఉంది.

హాలుకు మధ్యగా వేసిన ఖరీదైన సోఫా చూపిస్తూ...

''కూర్చోండి'' అంది సరోజిని...

గోడకు తగిలించిన సరోజిని దివంగత భర్త రవీంద్ర తైలచిత్రం!

• • •

స్నానం అయ్యాక కొసరి కొసరి వడ్డిస్తూ భోజనం పెట్టింది సరోజిని.

సమయం తొమ్మిదయింది. భోజనాలు ముగిశాక రెండు లవంగం పలుకులు అరచేతిలో పెట్టింది. నా అలవాట్లు ఎంత తీరుగా గుర్తుపెట్టుకుంది!

తాను కూడా భోజనం చేసివచ్చి నా ప్రక్కనే సోఫాలో కూర్చుని టీవీలో వస్తున్న ప్రోగ్రాం రిమోట్‌తో కట్టేసింది.

''ఒక్కపాట పాడండి మాష్టారూ..'' అంది.

ఎదురుగా మరో సోఫాలో కూర్చుని మేగజైన్ తిరగే స్తున్న షాలిని సంభ్రమంగా, అందంగా కళ్లెత్తి మావైపు చూసింది.

''మాష్టారు గొప్పగా పాడతారు.. తెలుసుకదా...'' అంది శాలినితో.

మందహాసం చేస్తూ 'తెలుసు' అని కంటిచూపుతోనే వ్యక్తీకరించింది షాలిని.

ఇబ్బంది పడుతూ.. ''నేను పాడ్డం మానేసి చాలాఏళ్లయింది. బహుశా ఇప్పుడు పాడలేను కూడా'' అన్నాను.

ఒక్కక్షణం సరోజిని కళ్లలో బాధ కనిపించింది. వెంటనే సర్దుకుని,

''అదేంకాదు.. మీరు పాడగలరు. పాడుతున్నారు.. అంతే'' అంది. అది అభ్యర్థనకాదు. నాపాలిట ఆజ్ఞ. శిరోధార్యమే!

అయిదు నిముషాలు కళ్లు మూసుకుని కూర్చుండిపోయాను. అది నేను పాటకి సన్నద్ధం అవుతూ మనసుని స్వరసంధానంలోనికి నడిపించడం అని సరోజినికి బాగా తెలుసు. ఎందుకు తెలీదు... ఎన్నిడజన్లపాటలు పాడి ఉంటాను.. సరోజిని కోసమే ప్రత్యేకంగా.. నాపాటల వెనక, నా కవిత్వం వెనక, నా రచనల వెనుక నిత్యనూతనంగా జ్వలించే ప్రేరణ సరోజిని కాక ఇంకెవరు...

పాట ప్రారంభిస్తూ చిన్న ఆలాపన చేశాను.

''కృష్ణశాస్త్రి పాటకదూ..'' అంది సరోజిని ఆనందంగా.

తనకి ఎంతో ఇష్టమైన పాట.

అందుకున్నాను...

'ఓపధికా.. ఓ.. ఓ... పధికా..

పదవా ఒకింత ఆగి..

నీ పయనం రపంత సాగి..

ఓ పధికా..

ఓ..ఓ.. పధికా...

నీ చిననాటి ఉషస్సులో,

పూచిన స్వప్నములేవో ఏవో..

ఆ తొలినాటి తమస్సులో..

అలరిన ఆశలు ఏవో.. ఏవో...'

అనూహ్యంగా.. అందంగానే పాడాను. సరోజిని ఎదుట అంతే!

కళ్ళనిండా నీళ్లు నింపుకుని.. చప్పట్లు కొట్టింది సరోజిని. చప్పట్లు కొడుతూ కళ్లు తుడుచుకుంది.

● ● ●

గదిలో పడుకున్నానేగానీ నిద్రపట్టడంలేదు.

సరోజిని సాంగత్యం కోసం మనసు తహతహ లాడుతోంది.

తాను డిగ్రీ చదువుకునే రోజుల్లో నాతో షేక్స్పియరు 'టెంపెస్ట్' నాటకం చెప్పించుకుంది. పదిహేనేళ్ల ఈ సాన్నిహిత్యంలో ఒకరంటే ఒకరికి అసామాన్యమైన ఇష్టం ఉన్నా ఎన్నడూ చెలియలికట్టదాటలేదు.

సరోజిని పరిచయంనాటికే నాకు పెళ్లయింది.

జీవితంలో కొంత ఆలస్యంగా సరోజిని నాకు తారసపడడం కాలంచేసిన గారడీ.

కానీ సరోజినితో కేవలం అమలినభావ శృంగారం నాకు చాలడంలేదు. సౌందర్య రసాధిదేవత సరోజినితో శరీరం పంచుకోవాలని మనసు ఉరకలు వేస్తూంది.

సరోజినికీ నేనంటే ఇష్టమే...

పైగా ఆమెకిప్పుడు భర్తలేని ఒంటరితనం.

'అన్నీ అనుకూలించాయి.. లే.' అని మనస్సు గగ్గోలు పెట్టేస్తూంది.. లేచాను.

సరోజిని గదిలో దీపం వెలుగుతూంది...

తలుపు తోశాను.. నిశ్శబ్దంగా తెరుచుకుంది...

లోపల సరోజిని.. టేబుల్‌లైట్ ముందు కుర్చీలో కూర్చుని టేబుల్‌పై తలవాల్చి నిద్రలో ఉంది.

అపురూపంగా ఉంది దృశ్యం... టేబుల్‌లైట్ కింద తెరచి ఉన్న డైరీ.. చేతిలోకి తీసుకున్నాను.

అక్షరాల వెంట కళ్లు పరుగుతీశాయి...

'ఇవాళ సుదర్శనం మాస్టారు వచ్చారు.. దైవసమానులు.. మనిషిలో అదే మంచితనం.. సౌశీల్యం... ఆయన సాహచర్యం జీవితంలో నాకు దొరికిన వరం. రేపు అడిగేస్తాను.. షాలినిని మాస్టారు కొడుకు మనోజ్‌కి ఇవ్వడం గురించి. నాకూతురికి మాష్టారు ఇంటికి కోడలిగా పంపడంకంటే ఆ పిల్లకి నేనివ్వగలిగే సంపద ఇంకేం ఉంటుంది...

మావారితో నేను గడిపిన జీవన మాధుర్యానికి గుర్తుగా జన్మించిన మహత్తర ఫలం షాలిని. ఈ ఫలాన్ని కోవెలలాంటి సుదర్శనం మాష్టారి ఇల్లు చేర్చడం సరైన నైవేద్యం అవుతుంది...'

నాకళ్లు మసకలు క్రమ్ముతున్నాయి. కాదు.. కాదు.. క్రమ్ముకున్న మసకలు వీడిపోతున్నాయి...

స్త్రీ పురుషుల కలయిక ఒక సల్లాపంగా భావించే నాకూ, లైంగిక సంబంధాన్ని ఒక పవిత్ర పునరుత్పత్తి క్రియగా భావించే సరోజినికీ ఎంత తేడా!

మౌనంగా, అవమానంగా, సరోజినిపట్ల సగౌరవంగా వెనుదిరిగాను...

సరోజిని ముందు నాకు శిష్యురాలు..

తరువాత స్నేహితురాలు..

ఇప్పుడు... గురువు!

''గుకారశ్చ అంధకారస్య, రుకారశ్చ తన్నిరోధస్య...''

చీకట్లోంచి నన్ను వెలుగులోకి నడిపించిన గురువు సరోజిని! నా మానస సరోవరంలో మాధురీ సుమం ఆవిష్కరించిన మరుత్తు సరోజిని!

★

## మనసుపడ్డ డైరెక్టర్



తను షాట్ ఓకే అయ్యేంతవరకూ ఎన్ని రీటేకులైనా చెప్పగలడు డైరెక్టర్. అందరినీ కమాండ్ చేసే శక్తి ఒక్క డైరెక్టర్‌కి మాత్రమే వుంటుంది. అలాంటి నేను 'మనసు పడ్డానుకానీ' చిత్రంలో నటించాలని తెగ మనసు పడిపోయాను అని మనసులో మాట చెప్పారు డైరెక్టర్ కె. విశ్వనాథ్ గారు. అవున్మరి. వాళ్లకి మాత్రం కోరికలుండవా?

## సమ్‌థింగ్ స్పెషల్

జానపదబ్రహ్మ విఠలాచార్య తన సినిమా షూటింగ్‌కు హీరో లేట్‌గా వస్తే వెంటనే కోతినో, పిల్లినో పెట్టి ఆ సీన్ లాగించి, హీరో అలా కోతో, పిల్లో అయ్యాడని చూపించేవాడు. ఆ ఇన్స్పిరేషన్‌తోనే కాబోలు ఫైట్‌మాస్టర్, దర్శకుడు అయిన టీన్నువర్మ భజరంగ్‌లో కరిష్మాతో అనుకున్న క్లయిమాక్స్‌ని కోతిని పెట్టి తీసేసాడట. కారణం సింపులే. కరిష్మాకపూర్ డేట్ ఇవ్వలేదట. ఇంకానయం కోతితోనే సరిపెట్టాడు. వరహావతారం అయితే?

-రాజీ

